**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేదీ : 9 నవంబర్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఏపిఎస్ ఆర్టీసి రిటైర్ట్ ఉద్యోగులకు చట్ట ప్రకారం తెల్ల రేషన్‌కార్డుల మంజూరు కోరుతూ...**

**ఆర్యా!**

రాష్ట్రంలో ఏపిఎస్ ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులు సుమారు 40 వేల మంది ఉన్నారు. వీరిలో నూటికి 60% మందికి ఇ.పి.ఎస్–95 కేంద్ర పెన్షన్ స్కీమ్ ద్వారా నెలకు రు.1,000/–ల, రు.2,500/–లు మాత్రమే పెన్షన్ అందుతుంది. ఇదికూడా ఉద్యోగ సమయంలో వారి జీతాల నుండి మినహాయించిన డబ్బుల నుండే చెల్లిస్తున్నారు. ఈ కొద్ది మొత్తంతో రిటైర్డ్ ఉద్యోగులు, వారిపై ఆధారపడ్డ కుటుంబాలు బ్రతకాలంటే చాలా కష్టం. కనుక తెల్లకార్డులు మంజూరు చేయాలని కోరుతున్నాం.

ఆర్టీసి పెన్షన్ సరిపోక మరోవైపు ప్రభుత్వ పథకాలు ఏవి వర్తించక వృద్ధాప్య జీవితంలో ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు, మానసిక వేదనకు గురవుతున్నారు. అందువలన వీరు పొందే పెన్షన్‌ను దృష్టిలో ఉంచుకుని తెల్లకార్డుకు అర్హులుగా గుర్తించాలని కోరుతున్నారు. తద్వారా వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు పొందడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి